Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

9440662699

# రాజధాని వార్తలు
RAJADHANI VARTALU

ఏపీ రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అది సరైన పద్ధతి కానే కాదు
- పి. హుస్సేన్ ఖాన్, యమ్.యస్.సి, ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu.com
9440662699

అమరావతి, సంపుట(Vol) : 6 సంచిక (Issue):221, పేజీలు (Pages) :4    ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)    శుక్రవారం, 24-01-2025

9440662699    rajadhanivartalu    X rajadhaniv    www.rajadhanivartalu.com    Postal Regd No: GTR/84/2019-21    RNI: APTEL/2019/77985    స్థాపితం:2015

# మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి చేస్తాం

అమరావతి: రాజధానిలో మంత్రి నారాయణ పర్యటన

నేలపాడు సమీపంలోనీ అడ్మినిస్ట్రేటివ్ టవర్లు,హై కోర్టు రాఫ్ట్ ఫౌండేషన్ వద్ద నీటి పంపింగ్ ను పరిశీలించిన మంత్రి.

నారాయణ,మంత్రి...

2015 జనవరి ఒకటో తేదీన ల్యాండ్ పూలింగ్ నోటిఫికేషన్ ఇస్తే కేవలం 58 రోజుల్లోనే రైతులు 34 వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారు.

ప్రపంచంలో టాప్ 5 లో ఒకటి గా చేయాలని లక్ష్యంగా పెట్టుకొని ఐకానిక్ భవనాలు డిజైన్లను నార్మన్ ఫాస్టర్ చేత చేయించాం


అధికారులు,ఉద్యోగులు,జడ్జీలు కోసం 2019కు ముందే మొత్తం 4053 అపార్ట్మెంట్లు పనులు ప్రారంభించాం

మాపై కక్షతో గత ప్రభుత్వం నిర్మాణాలు ఆపేసింది

అసెంబ్లీనీ 250 మీటర్ల ఎత్తులో నిర్మించి....మిగిలిన రోజుల్లో టూరిజం స్పాట్ గా చేయాలని డిజైన్ చేశాం

రాష్ట్ర స్థాయి అధికారులు అందరూ ఒకేచోట ఉండేలా 5 అడ్మినిస్ట్రేటివ్ టవర్ లు డిజైన్ చేశాం

కోటీ 3 వేల చదరపు అడుగుల తో భవనాలు




డిజైన్ చేసి పనులు ప్రారంభించాం

గత ప్రభుత్వం ఈ నిర్మాణాలు మొత్తం నీళ్ళలో పెట్టేసింది

నీళ్లలో ఉండటంతో నాణ్యత కోసం ఐఐటి నిపుణులతో అధ్యయనం చేశాం.

విద్యుత్ లైన్ లు,డ్రైనేజీలు,తాగు నీటి పైపులు అన్నీ అండర్ గ్రౌండ్ లో ఉండేలా డిజైన్ చేశాం

గత ప్రభుత్వం మొత్తం అడవిగా మార్చేసింది

న్యాయపరమైన కారణాలతో పనుల ప్రారంభ ఆలస్యం అయింది

ఇప్పటి వరకూ మొత్తం 40 పనులకు టెండర్లు పిలిచాం

జనవరి నెలాఖరు లోగా అన్నీ పూర్తి చేసి

ఫిబ్రవరి రెండో వారంలో పనులు ప్రారంభిస్తాం

గత ప్రభుత్వం అరాచక పాలనతో ప్రజలను భయభ్రాంతులను గురి చేసింది

మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి చేస్తాం

# గొప్ప విజన్ ఉన్న నాయకుడు లోకేష్ - మంత్రి కొలుసు పార్థసారథి

- **గొప్ప విజన్ ఉన్న నాయకుడు నారా లోకేష్ బాబు**
- **యువగళం పాదయాత్రతో రాష్ట్ర దిశా దశ మార్చిన నారా లోకేష్.**
- **రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి.**

నూజివీడు/తుక్కులూరు:జనవరి,23: రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆధ్వర్యంలో నూజివీడులో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ బాబు 41 వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మొదటిగా తెలుగుదేశం నాయకులతో కలిసి మంత్రి అడవి ఆంజనేయ స్వామి గుడి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సుమారు 10 వేలమంది నాయకులు కార్యకర్తలు మహిళలు యువతతో భారీ ర్యాలీ ప్రారంభించారు. సుమారు 10 కిలో మీటర్ల మేర నగర ప్రధాన రహదారి నుండి ఈ ర్యాలీ కొనసాగింది మధ్య మధ్య మధ్యలో కార్యకర్తలకు అభివాదం చేస్తూ కేక్ కత్తిరించి కార్యకర్తలకు పంపిణీ చేశారు . గాంధీ నగర్ నందన వనంలో ముగిసిన ర్యాలీ తరువాత భారీ కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలకు తినిపించి లోకేష్ బాబుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర విద్యా,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన నాయకుల కార్యకర్తలకు మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ మన యువనాయకుడు నారా లోకేష్ బాబు పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం తెలుగుదేశం కుటుంబ సభ్యులకు ఒక పండగ అని మంత్రి పేర్కొన్నారు.

లోకేష్ నాయకత్వంలో బహుళ జాతి సంస్థలు గూగుల్, రీలయన్స్ వంటి సంస్థలు రాష్ట్రంలో లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టారన్నారు లోకేష్ బాబు నాయకత్వంలో స్టీల్ దిగ్గజ సంస్థలు విశాఖపట్నం లో వేల కోట్లు పెట్టుబడులు పెట్టాయన్నారు. శోభనాచల భగవనుని ఆశీస్సులు లోకేష్ బాబు పై ఉండాలని తద్వారా మంచి పరిపాలన అందించాలని, ఆకాంక్షించారు.లోకేష్ బాబు నాయకత్వంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.లోకేష్ నాయకత్వంలో నూజివీడు నియోజకవర్గ ప్రజలు, జిల్లా ప్రజలందరికీ ఉపాధి ఉద్యోగాలు కలగాలని, అందరి జీవితాల్లో ఆనందం సిద్ధించాలని ఆకాంక్షించారు. శోభనాచల భగవానుడు



ఆశీస్సులతో రాష్ట్రంలో నారా చంద్రబాబు లోకేష్ బాబు నాయకత్వంలో జిల్లాలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలాషించారు. అలాగే రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాలకు అమలుకు ప్రజలు సహకరించాలన్నారు.¬ రైతులంతా సుఖ సంతోషాలతో ఉండాలంటే సకాలంకో వర్షాలు కురవాలి, ప్రకృతి సహకరించాలని దానికి ఆ శోభనాచల భగవానుడి కరుణా కటాక్షం ఉండాలన్నారు. శోభనాచల భగవానుడి చల్లని దీవెనలు రాష్ట్ర ప్రభుత్వంపై ఉండి తద్వారా ప్రజలకు మంచి పరిపాలన అందాలన్నారు. ఈ కొత్త సంవత్సరంలో దేవుళ్ళ అందరి ఆశీస్సులతో మన ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు లోకేష్ నాయకత్వంలో ప్రజలకు అంతా మేలు జరుగుతుందన్నారు.

నూజివీడు నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నమన్నారు. రానున్న 3 సంవత్సరాల్లో అమరావతిలో దేశంలో ఎక్కడా లేని రాజధాని నిర్మించబోతున్న కూటమి ప్రభుత్వం వరల్డ్ బ్యాంక్ ఆర్థిక సహాయంతో దేశంలోనే నెంబరు 1 రాజధానిని నిర్మించబోతున్న కూటమి ప్రభుత్వం చిత్త శుద్ధితో అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి మన నారా చంద్రబాబు నాయుడు లోకేష్ వారి సంకల్పానికి మనమందరం సహకరించాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధికి సంక్షేమం కోసం రోజుకి 14 గంటలు కష్టపడుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అన్నారు. భావి తరాల అభివృద్దే అజెండాగా పనిచేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం ప్రపంచ దేశాలన్నీ పర్యటించి సాంకేతికను నూతన విధానాలన్ని జోడించి రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి మన చంద్రబాబు అన్నారు. త్వరలో చింతలపూడి ప్రాజెక్టును పూర్తి చేసి నియోజకవర్గ ప్రజల త్రాగు ,సాగు నీటి కష్టాలు త్వరలో తీరుస్తున్న ప్రభుత్వం మాది అన్నారు. అలాగే గొప్ప విజన్ ఉన్న యువ నాయకుడు మన నారా లోకేష్ బాబు అన్నారు. ఎంతో అనుభవం చిత్త శుద్ది ఉన్న నాయకుడు మన ముఖ్యమంత్రి అన్నారు. రైతుల నుండి ధాన్యం కొన్న 48 గంటల్లో నగదు జమ చేస్తున్న ప్రభుత్వం మాది మంత్రి రూ.20 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు నూజివీడు నియోజకవర్గంలో రూ.,20 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు త్వరలో పూర్తి చేస్తామన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటి నెరవేరుస్తున్న ప్రభుత్వము కూటమి ప్రభుత్వం ప్రజలు తమకు అందించిన అఖండ విజయాన్ని బాధ్యతగా స్వీకరించి పేద ప్రజల సంక్షేమానికి, రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు ప్రజలు తమపై నమ్మకం ఉంచి అందించిన విజయాన్ని బాధ్యతగా భావిస్తున్నామన్నారు. ప్రజల ఆశలు , ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయడు కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే 5 ప్రధాన అంశాలపై చంద్రబాబునాయుడు సంతకాలు చేశారని, వాటిని పూర్తిస్థాయిలో నెరవేరుస్తున్నారన్నారు.

రాష్ట్రంలో రూ.16 వందల కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని పేదలకు పెన్షన్ ను 3 వేల నుండి 4 వేల రూపాయలకు పెంచడమే కాక 3 నెలల బకాయిలను కూడా జులై, 1వ తేదీనే అందించారన్నారు. వికలాంగులకు రూ,6 వేలు,ఫెంక్షన్ అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిది అని మంత్రి అన్నారు, యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం త్వరలో కల్పిస్తామన్నారు.ఉచిత గ్యాస్ పంపిణీ దీపావళినుండి అందించామని రాష్ట్రంలోని 61 లక్షల మంది వృద్దులు, దివ్యాంగులకు ఒకటవ తేదీనే పెన్షన్ అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం చేసినప్పటికీ ఇచ్చిన ప్రతీ హామీని తప్పనిసరిగా నెరవేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మండల నాయకులు తెలుగుదేశం జనసేన కూటమి నాయకులు, పెద్దలు,వెంకటేశ్వరరావు, శ్రీనివాసు, రమేష్,రఘు, అది, మధు, దుర్గాప్రసాద్, ఇళయరాజా, జగదీష్, సాంబశివరావు,బాలకృష్ణ, వర్మ, నాగేశ్వరరావు, ఎమ్, సుబ్రహ్మణ్యం, రఘునాథ్, హరినాథ్,గ్రామ పెద్దలు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ప్రజలు, మహిళలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చెస్ విజేతలకు నగదు బహుమతి ప్రదానం చేసిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

విజయవాడ : గన్నవరం మండలం ముస్తాబాదకు చెందిన ముస్తాబాద స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషనల్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన బొబ్బా రత్నారావు మెమోరియల్ చెస్ టోర్నమెంట్ లో గెలిచిన విజేతలకు ఎంపి కేశినేని శివనాథ్ నగదు బహుమతులు అందజేశారు. గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్ లో చెస్ అంతర్జాతీయ కోచ్ వీఆర్ ఆధ్వర్యంలో చెస్ టోర్నమెంట్ విజేతలు గురువారం కలిశారు. విజేతలకు ఎంపి కేశినేని శివనాథ్ మొత్తం రూ.1,12,000 నగదు బహుమతులు అందజేశారు. ఈ చెస్ టోర్నమెంట్ లో చిరాగ్ కొమ్మినేని విజేత గా నిలిచారు. సెకండ్ విన్నర్ శౌర్య కొండూరు, థర్డ్ విన్నర్ గా హర్షిత సాయి గెలిచారు. మొదటి తరగతి చదివే విద్యార్థులు రాఘ్విక్ యెర్నేని ప్రథమ బహుమతి, కెవల్ జైన్ ద్వితీయ బహుమతి, తృతీయ బహుమతి సహస్ర కొల్లి గెలిచారు. మొదటి తరగతి నుంచి ఏడవ తరగతి నిర్వహించిన ఈ పోటీల్లో తరగతి వారీగా గెలిచిన విద్యార్థులకు మొదటి,ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ బొబ్బా శ్రీనివాస్ కుమార్, సెక్రటరీ ఎన్.సుజాతల తోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# రాజధాని వార్తలు

### అందుకే మనం చదువుకోవాలి

విద్య తరగతి గదిని దాటి, వ్యక్తులు, సమాజాలు ఇంకా మొత్తం సమాజాలను ప్రభావితం చేసే విస్తృత శ్రేణి ప్రయోజనాలను ఇవ్వగలదు. చదువుకుంటే మాత్రమే కొన్ని ముఖ్య ప్రయోజనాలు మనకు వస్తాయి.

**1.** వ్యక్తిగత అభివృద్ధి: విద్య వ్యక్తిగత ఇంకా వృత్తిపరమైన వృద్ధికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలతో వ్యక్తులను సన్నద్ధం చేస్తుంది. విమర్శనాత్మక ఆలోచన, సమస్య పరిష్కారం ఇంకా నిర్ణయం తీసుకునే సామర్థ్యాలను పెంపొందిస్తుంది. చదువు వ్యక్తులకు తమ లక్ష్యాలను సాధించడానికి సాధికారత కల్పించడం ద్వారా ఆత్మగౌరవం ఇంకా విశ్వాసాన్ని పెంచుతుంది.

**2.** ఆర్థిక ప్రయోజనాలు: సగటున, విద్యావంతులైన వ్యక్తులు విద్య లేని వారి కంటే ఎక్కువ సంపాదిస్తారు, ఇది మెరుగైన ఆర్థిక స్థిరత్వానికి దారితీస్తుంది. విద్య విస్తృత శ్రేణి ఉద్యోగ అవకాశాలను పొందటానికి , నిరుద్యోగ సమస్యను తగ్గిస్తుంది. విద్యావంతులైన ప్రజలు ఉత్పాదకత , కొత్త ఆవిష్కరణలను పెంచడం ద్వారా దేశ ఆర్థిక అభివృద్ధికి దోహదం చేస్తుంది.

**3.** సామాజిక ప్రయోజనాలు: విద్య అందరికీ సమాన అవకాశాలను అందించడం ద్వారా సామాజిక , ఆర్థిక అసమానతలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది వ్యక్తులు వారి సామాజిక స్థితి , జీవన నాణ్యతను మెరుగుపరచుకోవడానికి వీలు కల్పిస్తుంది. విద్యావంతులైన వ్యక్తులు సమాజ , పౌర కార్యకలాపాల్లో పాల్గొనే అవకాశం ఎక్కువగా ఉంటుంది, అంటే రాజకీయ అవకాశాలు, వ్యాపార అవకాశాలను పొందటానికి దోహదం చేస్తుంది. విద్య తోనే సమాచారం పొందగలరు, ఇది సమాజానికి సహాయం చేయటానికి దోహదం చేస్తుంది.

**4.** ఆరోగ్య ప్రయోజనాలు: విద్య మెరుగైన ఆరోగ్య అవగాహన, ఆరోగ్యకరమైన జీవనశైలి ఎంపికలకు దారితీస్తుంది. అంటే మనం వ్యాయామం చేస్తే మంచిదని తెలుసుకోవం , మంచి ఆహారం తినటం, సమయానికి నిద్ర పోవటం వంటివి తెలుసుకోవచ్చు.
ఆరోగ్య సంరక్షణ , ఆరోగ్యకరమైన జీవన పరిస్థితులకు మెరుగైన ప్రాప్యత కారణంగా విద్యావంతులైన వ్యక్తులు ఎక్కువ కాలం జీవిస్తారు.
విద్యావంతులైన తల్లులు తమ పిల్లలకు సరైన ఆరోగ్య సంరక్షణ లభించేలా చూసుకునే అవకాశం ఎక్కువగా ఉంటుంది, ఇది పిల్లల మరణాల రేటును తగ్గిస్తుంది.

**5.** సాంస్కృతిక ప్రయోజనాలు: విద్య వివిధ సంస్కృతుల అవగాహన , ప్రశంసలను ప్రోత్సహిస్తుంది, సహనం, వైవిధ్యాన్ని పెంపొందిస్తుంది.
ఇది సాంస్కృతిక వారసత్వం , విలువల పరిరక్షణలో సహాయపడుతుంది.

**6.** సాంకేతిక, శాస్త్రీయ పురోగతి: విద్య సృజనాత్మకత, ఆవిష్కరణలను పెంపొందించడం ద్వారా సాంకేతిక శాస్త్రీయ పురోగతిని పొందవచ్చు.
విద్యావంతులైన వ్యక్తులు కొత్త సాంకేతికతలు, కంపెనీలను నడపడం బాగా చేయవచ్చు.

**7.** పర్యావరణ ప్రయోజనాలు: విద్య పర్యావరణ సమస్యలపై అవగాహనను ప్రోత్సహిస్తుంది. విద్యావంతులైన వ్యక్తులు పర్యావరణాన్ని రక్షించే పరిరక్షణ ప్రయత్నాలలో , మద్దతు విధానాలలో పాల్గొనే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

**8.** ప్రపంచ ప్రయోజనాలు:విద్య వివిధ ప్రజా సమూహాల మధ్య అవగాహన , సహకారాన్ని ప్రోత్సహిస్తుంది, ప్రపంచ శాంతి , స్థిరత్వానికి దోహదం చేస్తుంది.ఇది ప్రపంచ పౌరసత్వం , బాధ్యతను పెంపొందిస్తుంది. పేదరికం, వాతావరణ మార్పు, అసమానత వంటి ప్రపంచ సవాళ్లకు దోహదపడేలా వ్యక్తులను ప్రోత్సహిస్తుంది.

**9.** సాధికారత: విద్య అనేది మహిళలు , బాలికలను శక్తివంతం చేయడానికి శక్తివంతమైన సాధనం, ఇది ఎక్కువ లింగ సమానత్వానికి దారితీస్తుంది. ఇది మానవ హక్కులపై అవగాహనను ప్రోత్సహిస్తుంది. ఇది మరింత న్యాయమైన, సమానమైన సమాజాలకు దారితీస్తుంది.

**10.** జీవితాంతం నేర్చుకోవడం: విద్య నేర్చుకోవడం పట్ల ప్రేమను కలిగిస్తుంది , జీవితాంతం నేర్చుకోవడం , స్వీయ-అభివృద్ధిని కొనసాగించడానికి వ్యక్తులను ప్రోత్సహిస్తుంది.వేగంగా మారుతున్న ప్రపంచంలో, విద్య వ్యక్తులు కొత్త సవాళ్లు , అవకాశాలకు అనుగుణంగా ఉండటానికి సహాయపడుతుంది.

విద్య అనేది ఒక ప్రాథమిక మానవ హక్కు , దీంతో వ్యక్తిగత, సామాజిక, ఆర్థిక అభివృద్ధికి సహాయం చేస్తుంది. ఇది మన జీవితాలను, మన ప్రజలను, మన గ్రామాన్ని , మన దేశాన్ని, ప్రపంచాన్ని విస్తృతంగా మార్చే శక్తిని మీకు ఇస్తుంది. అందుకే మనం చదువుకోవాలి.

rajadhanivartalu.com

# పోలీసింగ్ సేవలు...

- **విజయవాడ లో వున్న ఫ్రెండ్లీ పోలీసింగ్ సేవలు రాష్ట్రం మొత్తం వుండాలి :ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)**
- **ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో సురక్షా కమిటీలు ఏర్పాటు**



విజయవాడ : విజయవాడ లో వున్న ఫ్రెండ్లీ పోలీసింగ్ సేవలు రాష్ట్రం మొత్తం వుండాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో విజయవాడ ఏ ప్లస్ కన్వెన్షన్ లో జరిగిన సురక్ష ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎంపి కేశినేని శివనాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. హెూంమంత్రి వంగలపూడి అనిత, ఎంపి కేశినేని శివనాథ్ కలిసి సురక్ష కమిటీలను ప్రారంభించారు. ఎంపీ కేశినేని శివ నాథ్,పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు సురక్ష కోర్ కమిటీ సభ్యులను సత్కరించారు. ఈగల్ వెహికల్స్ ను కూడా ఎంపీ కేశినేని శివనాథ్ ప్రారంభించారు

అలాగే సురక్ష కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర హెూం మినిస్టర్ అనిత, డి.జి. పి ద్వారక తిరుమలరావు, , ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బొండా ఉమా మహేశ్వరరావు, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్,వసంత కృష్ణ ప్రసాద్, శ్రీరాం రాజగోపాల్ తాతాయ్య, కొలికపూడి శ్రీనివాస రావు, సుజనా చౌదరి, కామినేని శ్రీనివాస్, ,విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు లతో కలిసి విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ పోలీసుశాఖ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ విజయవాడలో ఫ్రెండ్లీ పోలీసింగ్ సేవలు పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు బాగా అమలు చేస్తున్నారని, ఈసేవలు రాష్ట్ర వ్యాప్తంగా వుండాలని ఆకాంక్షించారు. సిపి రాజశేఖర్ బాబు బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి సమర్థవంతంగా పనిచేస్తూ....ప్రజల మన్ననలు అందుకున్నారని కొనియడారు. వరదల సమయంలో సిపి రాజశేఖర్ ఆధ్వర్యంలో విజయవాడ పోలీసులు ప్రజలకు అనేక సేవలందంచారన్నారు.

గత పోలీస్ కమిషనర్ నగరంలో ఏదోక సమస్య సృష్టించేవాడు. కానీ ప్రస్తుతం వున్న కమిషనర్ రాజశేఖర్ బాబు ఏ సమస్యనైనా ప్రజాప్రతినిధుల సహకారంతో పరిష్కరిస్తూ, సమన్వయంతో ముందుకు సాగుతున్నాడన్నారు. ఎన్టీఆర్ జిల్లా లోని ప్రజాప్రతినిధుల సహకారం కమిషనర్ రాజశేఖర్ బాబుకి వుంటుందన్నారు. రాష్ట్రంలోని ఏ జిల్లాలో లేని విధంగా ఒక్క ఎన్టీఆర్ జిల్లాలోనే అన్ని పోలీస్ స్టేషన్స్ డ్రోన్స్ కలిగి వుండటం ఎంతో గర్వంగా వుందన్నారు. అలాగే ఎన్టీఆర్ కమిషనరేట్ పిలుపు అందుకుని జిల్లాలోని వ్యాపారవేత్తలు 1100 సిసి కెమెరాలకు సహకారంతో అందించటం ఆనందంగా వుందన్నారు.

రాజధాని ప్రాంతంలో వున్న విజయవాడ నగరంలో పోలీసులకు పని భారం బాగా పెరిగిందని, పోలీస్ శాఖకి కావాల్సిన సిబ్బందిని, వాహనాలను అందించాలని హెూంమంత్రి అనిత ను ఎంపి కేశినేని శివనాథ్ కోరారు. అలాగే విజయవాడ వన్ టౌన్ లో పోలీస్ క్వార్టర్స్ బాగుచేయించటంతో పాటు , పాతబడిన పోలీస్ స్టేషన్స్ భవనాలను ఆధునీకరించాలని ఎంపి కేశినేని శివనాథ్ అడిగారు.

rajadhanivartalu.com

## సమస్యలు పరిష్కరించాలంటూ.. మంత్రి గొట్టిపాటితో భేటీ అయిన తెలుగునాడు కార్మిక సంఘం నేతలు

అమరావతి: తమ సమస్యలు పరిష్కరించాలంటూ.. తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం నేతలు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తో భేటీ అయ్యారు. సచివాలయంలో బుధవారం జరిగిన వీరి భేటీలో పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. సచివాలయాల పరిధిలో ఉన్న సుమారు 7,400 మంది గ్రేడ్ 2 జూనియర్ లైన్ మెన్ లను విద్యుత్ శాఖలో విలీనం చేయడంతో పాటు నాలుగు డిస్కంలను ట్రాన్స్ కో పరిధిలోకి తీసుకు రావాలని సంఘం నేతలు కోరారు.

అదే విధంగా విద్యుత్ శాఖలోని కాంట్రాక్ట్ కార్మికులకు కూడా శాఖాపరంగానే జీతాలు అందించాలని విన్నవించారు. పని ఒత్తిడిని అధిగమించే విధంగా ఉద్యోగులకు విధులు కేటాయింపు జరగాలని విజ్ఞప్తి చేశారు.

ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు ఇవ్వాల్సిన నిధుల నుంచి ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ కు గత ప్రభుత్వం చెల్లించిన రూ.25,000 కోట్లను కూడా తిరిగి సంస్థలో జమ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. వీటితో పాటు కొన్ని శాఖాపరమైన సమస్యలను కూడా పరిష్కరించాలని మంత్రి గొట్టిపాటి దృష్టికి తీసుకెళ్లారు. తెలుగునాడు కార్మిక సంఘం నేతల సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి గొట్టిపాటి... సమస్యలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటానని కార్మిక సంఘం నేతలకు హామీ ఇచ్చారు. విద్యుత్ శాఖకు చెందిన ఉద్యోగులు తుఫానులు, వరదలు., ఇతర ప్రకృతి వైపరీత్యాల సమయంలో వెలకట్టలేని సేవలు చేశారని వారిని అభినందించారు. అదే విధంగా గత ఎన్నికల సమయంలోనూ విద్యుత్ శాఖ ఉద్యోగులు మంచిగా విధులు నిర్వహించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పర్యతనేని సాంబశివరావు, ఎమ్.శ్రీరామమూర్తి, వెంకటేశ్వరరావు పలువురు నేతలు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

**మంత్రి గొట్టిపాటిని కలిసిన ఆక్వా రైతులు...**

అధిక లోడ్ తో పాటు ట్రాన్స్ ఫార్మర్ రుసుములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలంటూ పలువురు ఆక్వా రైతులు మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను బుధవారం సచివాలయంలో కలిశారు. తమ సమస్యలను మంత్రికి వివరించారు. దీనిపై స్పందించిన మంత్రి గొట్టిపాటి... వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి...

ఆక్వా రైతుల సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కామిరెడ్డి ఈశ్వరరావు, డీవీవీఎస్ చౌదరితో పాటు పలువురు ఆక్వా రైతులు పాల్గొన్నారు.

## నెరవేరిన ముఖ్యమంత్రి హామీ, పారిశుద్య కార్మికులకు లక్ష రూపాయల నగదు

కడప, జనవరి 22: పారిశుద్య కార్మికుల కృషిని గౌరవిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ముగ్గురు పారిశుద్య కార్మికులకు నగదు బహుమతిని బుధవారం తన ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ... మైదుకూరు మున్సిపాలిటికి చెందిన పారి శుద్య కార్మికులు పి.అమ్ములమ్మ, జి. చెన్నమ్మ, యం.గంగాధర్..లు విలువలు పాటిస్తూ విధులపట్ల అంకిత భావంతో సమాజ శ్రేయస్సుకు ఎంతో విలువైన సేవలందిస్తున్నారన్నారు.




# నమ్మించి నట్టేట ముంచారు...

**ఉద్యోగులను నమ్మించి నట్టేట ముంచారు**

**ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, ప్రభుత్వ మాజీ సలహాదారు నలమారు చంద్రశేఖర్‌రెడ్డి ఫైర్**

**మేనిఫెస్టోలో ఇచ్చిన 9 హామీలను గాలికొదిలేశారు**

**తక్షణం అమలు చేస్తామన్నవీ అస్సలు పట్టించుకోలేదు**

**గుర్తు చేసిన ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి**

**కనీసం 12వ పీఆర్సీ వేయకపోవడం న్యాయమా?**

**ఏ పెన్షన్ స్కీమ్ ఉందో ఉద్యోగులకు అర్థంకాని పరిస్థితి**

**పెన్షన్ స్కీం విషయంలో అసలు ప్రభుత్వ నిర్ణయం ఏంటి?**

**సీపీఎస్, జీపీఎస్, ఓపీఎస్..లపై స్పష్టత ఎప్పుడిస్తారు?**

**సూటిగా ప్రశ్నించిన నలమారు చంద్రశేఖర్‌రెడ్డి**

**ఉద్యోగులకు ప్రభుత్వ బకాయిలే రూ.26 వేల కోట్లు**

**రూ.1300 కోట్లిస్తున్నాం.. పండగ చేసుకోమంటారా?**

**సంక్రాంతి ముగిసి వారమైనా నిధులు విడుదల చేశారా?**

**అసలు ఉద్యోగుల సొమ్ముపై ప్రభుత్వ పెత్తనం ఎందుకు?**

ప్రెస్‌మీట్‌లో ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి ఆక్షేపణ

తాడేపల్లి: ఎన్నికలకు ముందు రకరకాల హామీలతో ఉద్యోగులకు మాయ మాటలు చెప్పిన కూటమి పార్టీ నాయకులు అధికారంలోకి వచ్చాక బొత్తిగా పట్టించుకోవడం మానేశారని, ప్రభుత్వం ఏర్పాటై ఏడు నెలలైనా మేనిఫెస్టోలో ప్రకటించిన 9 హామీల్లో కనీసం ఒక్కటి కూడా అమలుకు నోచుకోలేదని ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, ప్రభుత్వ మాజీ సలహాదారు నలమారు చంద్రశేఖర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులకు ప్రభుత్వమే రూ.26 వేల కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందని గుర్తు చేశారు. సంక్రాంతి సందర్భంగా ఇస్తామన్న రూ.1300 కోట్లు, పండగ ముగిసి వారమైనా విడుదల చేయలేదని ఆక్షేపించారు. తాడేపల్లిలోని వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.




ఉద్యోగుల బకాయిలు రూ.26 వేల కోట్లు:
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలైనా మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా ఉ ద్యోగులకిచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చిన పాపాన పోలేదు. మేనిఫెస్టోలో ఉద్యోగులకు 9 హామీలు ఇచ్చారు. వాటిలో కొన్నింటిని అధికారంలోకి రాగానే నెరవేరుస్తామన్నారు. కానీ, మాట నిలబెట్టుకోలేదు.

పాత పీఆర్సీ బకాయిలు, ఇతర బకాయిలు, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, ఈఎల్స్ ఎన్‌క్యాష్‌మెంటు, జీపీఎఫ్, ఏపీ జీఎల్ఐ (ప్రభుత్వ బీమా), మెడికల్ రీయింబర్స్‌మెంట్, రిటైర్మెంట్ బెనిఫిట్స్.. వంటివి దాదాపు రూ.26 వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. వెంటనే అవన్నీ చెల్లించాలి.

సంక్రాంతి సందర్భంగా ఉద్యోగులకు రూ. 1300 కోట్లు ఇస్తున్నామని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆర్భాటంగా ప్రకటించినప్పుడు మా డబ్బులు మాకివ్వడం కూడా గొప్పేనా అని ఆశ్చర్యపోయాం. సంక్రాంతి ముగిసి వారం దాటినా ఉద్యోగులకు చెల్లించిన పాపాన పోలేదు.

సంక్రాంతి కానుక కింద రూ.250 కోట్లు టీడీఎస్ ఇస్తున్నామని మంత్రి ప్రకటించినప్పుడు నవ్వాలో ఏడవాలో అర్థంకాని పరిస్థితి ఉ ద్యోగులది. ఎందుకంటే ఆదాయపు పన్ను కట్టే ప్రభుత్వ ఉద్యోగులకు టీడీఎస్ కట్ కాదు. మరి ఆ డబ్బు ఎవరికి చెల్లిస్తున్నారో ఎందుకు చెల్లిస్తున్నారో అయోమయం నెలకొంది.

వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో..:
గత వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో ఉద్యోగులకు ఏదైనా బెనిఫిట్స్ అమలు చేయాలంటే సీఎస్ అధ్యక్షతన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించి మంత్రులను పిలిచి వారి సమక్షంలోనే ఫలానా బెనిఫిట్స్ కింద ఇంత అమౌంట్ ఇస్తామని తేదీలు ప్రకటించి విడుదల చేసేవారు.
కానీ ఈ కూటమి ప్రభుత్వంలో ఈ పారదర్శకత కొరవడింది. పత్రికల్లో ప్రకటనలే తప్ప ఉ ద్యోగులకు జరుగుతున్నది మాత్రం శూన్యం.

మాట తప్పిన కూటమి ప్రభుత్వం:
సీపీఎస్, జీపీఎస్ విధానాన్ని పునఃసమీక్షించి ఆమోదయోగ్యమైన నిర్ణయాన్ని వెలువరిస్తామన్నారు. కానీ ఇప్పటి వరకు అందుకు సంబంధించిన అడుగులు పడినట్టు కనిపించడం లేదు.
%-% సీపీఎస్, జీపీఎస్, ఓపీఎస్‌లో.. ఏ విధానంలో కొనసాగుతున్నామో ఉద్యోగులకు అర్థంకాని పరిస్థితి నెలకొంది.
%-% మెరుగైన పీఆర్సీ అమలు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారు. 1.07.2023 నుంచి పీఆర్సీ అమలు చేయాల్సి ఉన్నా అధికారంలోకి వచ్చిన ఈ ఏడు నెలల్లో కనీసం పే రివిజన్ కమిషన్ కూడా ఏర్పాటు చేయలేదు.
ఉద్యోగులకు వచ్చే అలవెన్సులు చాలా తక్కువగా ఉన్నాయని, అధికారంలోకి వచ్చాక పునఃపరిశీలన చేసి అలవెన్సులు పెంచుతామని హామీ ఇస్తే.. హెచ్ఆర్ఏ పెంచుతారని ఆశించిన ఉద్యోగులకు భంగపాటు తప్పలేదు.

ఉద్యోగుల డిమాండ్లు:
కూటమి ప్రభుత్వం వచ్చీరాగానే ఉద్యోగులు, పెన్షనర్లకు మధ్యంతర భృతి (ఐఆర్) ఇస్తామని హామీ ఇచ్చారు. నెరవేర్చలేదు. 30 శాతం తగ్గకుండా ఐఆర్ ఇవ్వాలి.

ప్రతినెలా ఒకటో తారీఖున పెన్షన్లు, జీతాలు ఇస్తామని చెప్పిన హామీ మొదటి రెండు నెలలకే పరిమితమైంది. గడిచిన నాలుగులు నెలలుగా 5, 6 తేదీల తర్వాతనే జీతాలు చెల్లిస్తున్నారు.

పెన్షనర్లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని చెప్పి ఓటేయించుకున్నారు కానీ అధికారంలోకి వచ్చాక పట్టించుకోలేదు.
తక్కువ జీతాలు పొందే ఔట్ సోర్సింగ్ ఉ ద్యోగులకు ప్రభుత్వ పథకాలు వర్తింపజేస్తామని చెప్పారు. ఇప్పటివరకు అలాంటి పథకాలేవీ వర్తింప జేయలేదు.

అధికారంలో ఉన్నప్పుడు వేతనాలు రూ. 5 వేల నుంచి రూ. 10 వేలకు పెంచుతామని వలంటీర్లకు లేనిపోని ఆశలు కల్పించారు. ఎన్నికల్లో ఉపయోగించుకుని అధికారంలోకి వచ్చాక వేతనాలు పెంచకపోగా కనీసం వారిని ఉద్యోగాల్లో చేర్చుకోకుండా, జీతాలు చెల్లించకుండా వేధిస్తున్నారు.

ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఉద్యోగులకు ఇచ్చిన 9 హామీలు తక్షణం అమలు చేయాలి. ఉద్యోగులు, పెన్షనర్లకు పెండింగ్ పెండింగ్ పెట్టిన రెండు డీఏ బకాయిలు చెల్లించాలి.

ప్రతి ఏడాది జనవరిలో విధిగా జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఏడాదికి 4 లక్షల ఉద్యోగాల చొప్పున ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఇప్పటివరకు జాబ్ క్యాలెండర్ ప్రకటించలేదు. మొదటి సంతకం చేసి మెగా డీఎస్సీని అటకెక్కించారు.

యువతకు ఉద్యోగం ఇవ్వలేకపోతే నెలకు రూ.3 వేలు నిరుద్యోగభృతి చెల్లిస్తామని చెప్పి మాట తప్పారు. తక్షణం అమలు చేయాలి. విదేశీ విద్య పథకాన్ని అమలు చేయాలి.

రాష్ట్రంలో 3.80 లక్షల మంది పెన్షనర్లు ఉ న్నారు. అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ 70 ఏళ్లు దాటిన వారికి 10 శాతం, 75 ఏళ్లు దాటిన వారికి 15 శాతం మంజూరు చేయాలి.

ప్రభుత్వం చెల్లించాల్సిన వాటాను చెల్లించకపోవడంతో కార్పొరేట్ ఆస్పత్రులు ఉ ద్యోగులు, పెన్షనర్ల హెల్త్ కార్డులకు ఉచిత వైద్యం నిరాకరిస్తున్నాయి.

అందుకే ప్రభుత్వ వాటా నిధులు ఎప్పటికప్పుడు విధిగా చెల్లించి క్యాష్ లెస్ ట్రీట్మెంట్ అమలు జరిగేలా చూడాలి.

అర్హులైన ఉద్యోగులకు పదోన్నతి కల్పించడంతోపాటు ఆయా శాఖల్లో ఉన్న ఖాళీలను గుర్తించి నిరుద్యోగులకు ఉ ద్యోగాలివ్వాలి.

ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్ అయ్యేలోపు ప్రభుత్వం తరఫున ఉచితంగా ఇంటి స్థలాలు కేటాయించాలి.

---

## WEF సదస్సు ద్వారా ప్రపంచ వేదికపై 'ఏపీ బ్రాండ్' ఇమేజ్

**ప్రభుత్వ పాలసీలు, అవకాశాలు, ఆలోచనలను వివరించి దిగ్గజ సంస్థలకు ఆహ్వానం**

**ముఖాముఖి భేటీలు, సదస్సులు, చర్చలతో ఏపిని ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు**

**మార్స్క్ నుంచి మైక్రోసాఫ్ట్ ప్రపంచ స్థాయి సంస్థలు, సీఈవోలతో చర్చలు**

**నెట్వర్క్ విస్తరణ, బ్రాండ్ ప్రమోషన్ లో సక్సెస్....ఆశావాహంగా సిఎం బృందం దావోస్ టూర్**

**ముగిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం పర్యటన...తిరుగు ప్రయాణం**

దావోస్, జనవరి 23:- ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడం, రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకురావడం కోసం నెట్వర్క్ ను ఏర్పాటు చేసుకోవడం లక్ష్యంగా సాగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాలుగు రోజుల దావోస్ పర్యటన విజయవంతంగా ముగిసింది. ఈ నాలుగు రోజులు ఒకవైపు ప్రపంచంలోని ప్రముఖ సంస్థల సీఈవోలు-అధిపతులతో, పలు దేశాల ప్రతినిధులతో చర్చలు జరుపుతూనే... మరోవైపు రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సుల్లో విరామం లేకుండా పాల్గొని ఆంధ్రప్రదేశ్‌ను, ఎపి బ్రాండ్ ను ముఖ్యమంత్రి ప్రమోట్ చేశారు.

సమావేశాలు సఫలం :
ప్రపంచం దేశాల నుంచి దావోస్‌కు వచ్చిన పెట్టుబడిదారులను ఆకట్టుకోవడంలో చంద్రబాబు సంపూర్ణంగా సఫలమయ్యారు. వివిధ రంగాలకు చెందిన దాదాపు 15 ప్రపంచ అత్యున్నత వాణిజ్య సంస్థల అధిపతులతో సమావేశమై ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించారు. వాణిజ్యాభివృద్ధికి, పారిశ్రామికవేత్తల కోసం రాష్ట్రం కొత్తగా తీసుకువచ్చిన పాలసీలు, స్వర్ణాంధ్ర-2047 ప్రణాళికలు... పెట్టుబడిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయసహకారాల గురించి వివరించారు. రాష్ట్రానికి వచ్చి అనుకూలతలను ప్రత్యక్షంగా పరిశీలించాలని వారిని ఆహ్వానించారు. దీంతో పలు ప్రముఖ సంస్థలు రాష్ట్రంలో తమ ప్రాజెక్టులను నెలకొల్పేందుకు ఆసక్తి కనబరిచాయి. స్వయంగా రాష్ట్రంలో పర్యటించి పెట్టుబడుల అంశాలన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఆయా సంస్థలు సంసిద్ధతను వ్యక్తం చేశాయి.

పర్యటన మొదటి రోజు :
వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సు తొలిరోజు పర్యటనలో ముందుగా జ్యూరిచ్‌లోని హిల్టన్ హోటల్‌లో స్విట్జర్లాండ్‌లోని భారత అంబాసిడర్ మృధుల్ కుమార్‌తో సమావేశమై రాష్ట్రానికి స్విట్జర్లాండ్ నుంచి పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫార్మాస్యుటికల్స్, మెడికల్ డివైజ్‌లు, టెక్నికల్ టెక్స్‌టైల్స్, రైల్ కాంపోనెంట్ వంటి తయారీ రంగంలో విస్తృతంగా అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. ఏపీ, స్విట్జర్లాండ్ యూనివర్సిటీలు.. ఏపీలో ఏర్పాటు చేస్తున్న స్కిల్లింగ్, ఏఐ యూనివర్సిటీకి కలిసి పనిచేసేలా చూడాలని మృధుల్ కుమార్‌కు చెప్పారు.

స్విట్జర్లాండ్ కంపెనీల సీఈవోలతో భేటీ :
స్విస్‌మెన్, ఓర్లికాన్, ఆంగ్స్ట ఫిస్టర్, స్విస్ టెక్స్‌టైల్స్ సీఈవోలతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులకు గల అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు.
స్విస్‌మెన్: రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు, ఇన్నోవేషన్ హబ్‌లు - ఇంక్యుబేటర్ల ఏర్పాటు, స్విస్ వెట్ తరహాలో రాష్ట్రంలో ప్లంబింగ్ ల్యాబ్‌ల ఏర్పాటుకు, శిక్షణ కార్యక్రమాలకు 'స్విస్‌మెన్' కంపెనీ ముందుకు రావాలని ముఖ్యమంత్రి కోరారు.
ఓర్లికాన్: రాష్ట్రంలో అడ్వాన్స్ కోటింగ్ సెంటర్ ఆవశ్యకత ఉందని, అలాగే ఆటోమోటివ్, ఏరోస్పేస్, ఎనర్జీ, టూలింగ్ రంగాల్లో అవకాశాలు ఉన్నాయని, పరిశోధన కోసం ఏఎం సెంటర్ నెలకొల్పవచ్చని... వీటిని 'ఓర్లికాన్' వినియోగించుకోవచ్చని చంద్రబాబు చెప్పారు.
ఆంగ్స్ట ఫిస్టర్: అడ్వాన్స్డ్ సీలింగ్ సొల్యూషన్స్ ప్లాంట్, యాంటీవైబ్రేషన్ సిస్టమ్ ఫెసిలిటీని ఏర్పాటు చేయమని 'ఆంగ్స్ట ఫిస్టర్'ను కోరారు.
స్విస్ టెక్స్‌టైల్: ఏపీ టెక్స్‌టైల్ రంగంలో కాంట్రాక్ట్ మాన్యుఫాక్చరింగ్, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్, స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం కోసం 'స్విస్ టెక్స్‌టైల్స్' ఆహ్వానం పలికారు.

జ్యూరిచ్‌లో అపూర్వ స్వాగతం :

దావోస్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు హాజరయ్యేందుకు ముందుగా జ్యూరిచ్ వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, అధికారుల బృందానికి జ్యూరిచ్ విమానాశ్రయంలో అపూర్వ స్వాగతం లభించింది. పెద్దఎత్తున తరలివచ్చిన యూరప్ టీడీపీ ఫోరం సభ్యులు, ప్రవాసాంధ్రులతో ముఖ్యమంత్రి ముచ్చటించారు.

కలుసుకున్న ఇరు రాష్ట్రాల సీఎంలు :
జ్యూరిచ్ విమానాశ్రయంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. రెండు రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, రాష్ట్రాలకు వస్తున్న పెట్టుబడులపై ముఖ్యమంత్రుల మధ్య చర్చ జరిగింది.
తెలుగు పారిశ్రామిక వేత్తలతో భేటీ జ్యూరిచ్‌లో తెలుగు కమ్యూనిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్‌లో చంద్రబాబు పాల్గొన్నారు. నిత్య స్ఫూర్తి నిచ్చే తెలుగు జాతిలో పుట్టడం తన అదృష్టంగా భావిస్తున్నానని....మళ్లీ జన్మంటూ ఉ ంటే తెలుగు బిడ్డగానే పుడతానని అన్నారు. తెలుగువారు ప్రపంచమంతా ఉండాలి... కర్మభూమిని పట్టించుకోవాలి... జన్మభూమికి అవకాశాలు కల్పించాలని జ్యూరిచ్ వేదికగా ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. యూరప్‌లోని 12 దేశాల నుంచి ఈ సమావేశానికి తెలుగు ప్రజలు వచ్చారు.

పర్యటన రెండవ రోజు:
పర్యటన రెండో రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు.. భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) ప్రత్యేక సెషన్‌లో గ్రీన్ ఇండస్ట్రియలైజేషన్‌పై ప్రసంగించారు. వ్యాపార, వాణిజ్య రంగాల్లో విజయం సాధించి... గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్లుగా ఎదిగే సత్తా భారతీయల్లో ఉ ందన్నారు. మానవ వనరుల లభ్యత ఏపీకి ప్లస్ పాయింట్ అని, ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంతోమంది ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు దోహదపడుతున్నారని, తమ ప్రతిభతో రాణిస్తున్నారని అన్నారు. స్వర్ణాంధ్ర %-% 2047 విజన్ రోడ్‌మ్యాప్‌లో భాగంగా రాష్ట్రంలో అమలు చేస్తున్న పది మార్గదర్శక సూత్రాలను ముఖ్యమంత్రి వివరించారు. భవిష్యత్ నాయకులను సిద్ధం చేయడానికి అమరావతిలో ఏర్పాటు చేయబోయే గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ ఉపయోగ పడుతుందని చెప్పారు. రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌కు గ్లోబల్ హబ్‌గా మార్చడానికి కృషి చేస్తున్నట్టు తన ప్రసంగంలో చెప్పారు.

ఆసక్తి చూపిన 'మార్స్క్': ప్రపంచంలోనే అతిపెద్ద సముద్ర రవాణా కంపెనీలలో ఒకటైన డెన్మార్క్‌కు చెందిన మార్స్క్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపింది. మార్స్క్ కంపెనీ సీఈవో విన్సెంట్ క్లర్క్‌తో చంద్రబాబు కీలక చర్చలు జరిపారు. వెయ్యి కిలోమీటర్ల పైనే తీరప్రాంతం కలిగి వుండటం, విస్తారంగా పోర్టులు ఉండటం... ఆంధ్రప్రదేశ్ బలమని, మానవ వనరులకు లోటు లేదని... విన్సెంట్ క్లర్క్‌కు తెలిపారు.
సిస్కో : డేటా సెంటర్లు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌లో పేరున్న మల్టీ-నేషనల్ టెక్నాలజీ సంస్థ సిస్కో చైర్మన్, సీఈవో చుక్ రాబిన్స్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. విశాఖ లేదా తిరుపతిలో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (%+జజ%) ఏర్పాటుతో పాటు, నెట్‌వర్క్ భాగాల తయారీకి ఆహ్వానించారు.
ఎల్జీ కెమ్ : దక్షిణ కొరియాలో అతిపెద్ద కెమికల్ కంపెనీ అయిన ఎల్జీ కెమ్ లిమిటెడ్ సీఈవో షిన్ హక్ చియోల్‌తో చర్చలు జరిపిన ముఖ్యమంత్రి ఎల్జీ కెమ్ అనుబంధ సంస్థ ఎనర్జీని రాష్ట్రంలో నెలకొల్పాల్సిందిగా కోరారు. పెట్రో కెమికల్ రంగంలో యూనిట్లు మూలపేట - విశాఖలోనూ, సెమీకండక్టర్ యూనిట్ తిరుపతిలోనూ నెలకొల్పేందుకు వున్న అవకాశాలను పరిశీలించమని కోరారు. అలాగే ఆంధ్రప్రదేశ్, దక్షిణ కొరియా మధ్య పెట్టుబడుల కోసం ఎల్జీ కెమ్ సీఈవోను అంబాసిడర్‌గా ఉ ండాలని అభ్యర్థించారు.
కార్ల్స్‌బెర్గ్ గ్రూప్: పళ్ల రసాలు, శీతల పానీయాలు, బీర్లు, ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్, ఉ త్పత్తి చేసే కార్ల్స్ బెర్గ్ గ్రూప్ సీఈవో జాకబ్ ఆరుప్ ఆండర్సన్‌తోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. ఇంటిగ్రేటెడ్ బ్రూవరీ, బాట్లింగ్ యూనిట్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేయమని అభ్యర్థించారు. ఇందుకోసం విశాఖపట్నం, కృష్ణపట్నం, శ్రీ సిటీలోని ఇండస్ట్రియల్ పార్కులను పరిశీలించమని చెప్పారు. బార్లీ, మొక్కజొన్న, వరి వంటి అధిక నాణ్యమైన ఆహార ఉత్పత్తులను సేకరించేందుకు ఏపీ రైతులతో భాగస్వామి కావాలని కోరారు.
ఆర్సెల్లార్ మిట్టల్ ప్రాజెక్టు: అనకాపల్లిలో రూ. 1.4 లక్షల కోట్ల పెట్టుబడితో 17.8 మిలియన్ టన్నుల సామర్థ్యంతో ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్రాజెక్టుపై ఆర్సెలార్ మిట్టల్/నిప్పన్ స్టీల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ ఎన్. మిట్టల్, సీఈవో ఆదిత్య మిట్టల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు.
వెల్స్పన్ వెల్స్పన్ చైర్మన్ బీకే గోయింకాతో పెట్టుబడులపై ముఖ్యమంత్రి చర్చలు జరిపారు.
పర్యటన మూడవ రోజు :

గూగుల్ క్లౌడ్ : సర్వర్ల కోసం సొంత చిప్‌లను రూపొందిస్తున్న గూగుల్ విశాఖలో డిజైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్‌ను కోరారు. గూగుల్ క్లౌడ్ తన సర్వర్ సప్లై చైన్ అనుసంధానించేలా తయారీ యూనిట్‌ను ఏపీలో నెలకొల్పాలని థామస్ కురియన్‌కు ముఖ్యమంత్రి సూచించారు. సర్వర్ నిర్వహణ సేవల విషయంలో ఏపీని ప్రధాన కేంద్రంగా చేసుకోవాలని అన్నారు.
పెట్రోనాస్ : మలేషియాకు చెందిన ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కంపెనీ పెట్రోనాస్ ప్రెసిడెంట్, గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ముహమ్మద్ తౌఫిక్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న పెట్రోనాస్ కాకినాడ ప్లాంటులో రూ. 13,000 కోట్ల నుంచి రూ. 15,000 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. పెట్రోకెమికల్ హబ్‌గా అవతరిస్తున్న మూలపేటలోనూ, అలాగే గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌లోనూ భాగస్వామి కావాలని ముహమ్మద్ తౌఫిక్‌ను కోరారు.
పెప్సీకో : ప్రపంచంలో రెండో అతిపెద్ద ఫుడ్ బెవరేజెస్‌గా ఉన్న పెప్సీకో ఇంటర్నేషనల్ బెవరేజస్ సీఈవో యూజీన్ విల్లెంసెన్, పెప్సీకో ఫౌండేషన్ చైర్మన్ స్టీఫెన్ కెహోతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఇప్పటికే ఏపీలోని శ్రీసిటీలో బాటిలింగ్ ప్లాంట్ నిర్వహిస్తున్న పెప్సికో బెవరేజెస్... విశాఖపట్నాన్ని గ్లోబల్ డెలివరీ సెంటర్‌గా చేసుకుని పెప్సీకో డిజిటల్ హబ్‌ను ఏర్పాటు చేయవచ్చని ముఖ్యమంత్రి సూచించారు. గ్లోబల్ బిజినెస్ సర్వీస్ సెంటర్‌ను విశాఖకు విస్తరించాల్సిందిగా కోరారు. కుర్‌కురే మ్యానుఫాక్చరింగ్ యూనిట్ ఏర్పాటుతో పాటు పెప్సీకో తమ సప్లై చైన్ ద్వారా రైతులకు ప్రయోజనం చేకూర్చేలా ఏపీసీఎన్ఎఫ్‌తో భాగస్వామ్యం కావాలని కోరారు.
బహ్రెయిన్ ప్రతినిధులు : బహ్రెయిన్ ప్రైమ్ మినిస్టర్ కార్యాలయం ప్రతినిధి హమద్ అల్ మహ్మూద్, ముంతాలకత్ సీఈవో అబ్దుల్లా బిన్ ఖలీఫా అల్ ఖలీఫాతోనూ ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పాలసీలను వివరించారు.

బిల్‌గేట్స్‌తో భేటీ : ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్య, విద్య, ఆవిష్కరణల కేంద్రంగా మార్చేందుకు సహకరించాలని మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకులు, బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ ఫౌండర్ బిల్ గేట్స్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు అభ్యర్థించారు. ఆంధ్రప్రదేశ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ హెల్త్ ఇన్నోవేషన్, డయాగ్నోస్టిక్స్ ప్రారంభించాలని, అలాగే ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు విషయంలో సూచనలు చేయాలని కోరారు. బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ విజయవంతంగా అమలు చేస్తున్న హెల్త్ డ్యాష్‌బోర్డ్‌లు, సామాజిక కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్‌లో కూడా నిర్వహించాలని చంద్రబాబు సూచించారు.

For detailed article please visit at the following -

https://rajadhanivartalu.com/ap-brand-image-at-wef-summit-2025/

RAJADHANI CLASSIFIEDS Ad. Call
9440662699, rajadhanivartalu.com

EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యన్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు,
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur
- , అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam,
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri

MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్

NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం
- జ్ఞానానందం, ఐనవోలు చర్చ్
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం
- Hotel Ilapuram, Vijayawada
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్
- Insurence needs for NRI's
- Hareesh Video Shooting
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎల్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్,
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699


# త్రిష, టోవినో థామస్, వినయ్ రాయ్ - తెలుగు ట్రైలర్ లాంచ్ - ఈనెల 24న తెలుగు విడుదల

అఖిల్ పాల్, అనాస్ ఖాన్ రచన దర్శకత్వంలో రాజు మల్లియాత్, రాయ్ సిజె నిర్మాతలుగా టోవినో థామస్, త్రిష ప్రధాన పాత్రలు పోషిస్తూ వినయ్ రాయ్, మందిర బేడి తదితరులు కీలకపాత్ర పోషిస్తూ ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం ఐడెంటిటీ. మలయాళంలో విడుదలైన ఈ చిత్రం రెండు వారాలలో 50 కోట్లకు పైగా వసూలు చేసి 2025 లో తొలి హిట్ సినిమాగా నిలిచింది. జేక్స్ బెజోయ్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందించగా అఖిల్ జార్జ్ సినిమాటోగ్రఫీ చేశారు.

ఈ చిత్రానికి చామన్ చక్కో ఎడిటింగ్ చేశారు. ఇప్పుడు తెలుగు ప్రేక్షకులకు అత్యంత చెరువుగా మూవీ మాక్స్ శ్రీనివాస్ మామిడాల సమర్పణలో శ్రీ వేదాక్షర మూవీస్ చింతపల్లి రామారావు గారు కలిసి ఈ చిత్రం తెలుగు రాష్ట్రాలలో విడుదల కానుంది. ఈ నెల 24వ తేదిన తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే నేడు హైదరాబాదులో చిత్ర యూనిట్ సమక్షంలో ఈ చిత్ర తెలుగు ట్రైలర్ లాంచ్ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా మామిడాల శ్రీనివాస్ మాట్లాడుతూ
"ఐడెంటిటీ చిత్ర ట్రైలర్ లంచ్ కు వచ్చిన అందరికీ ధన్యవాదాలు. ఈ సినిమా తెలుగు ప్రేక్షకుల ముందుకు రావాలి అనే ఉద్దేశంతో తీసుకొచ్చాము. ఈ చిత్రం మలయాళంలో జనవరి 2వ తేదీన విడుదలై ఇప్పటికే 40 కోట్లకు పైగా వసూలు చేసింది. సంక్రాంతి సమయానికి ఇక్కడ సినిమాలు ఉండటంవల్ల అదే సమయంలో విడుదల చేయలేకపోయాము. అందుకే ఈనెల 24వ తేదీన విడుదల చేస్తున్నాము. ఈ చిత్రంలో మన తెలుగువారి కొడుకుని యాక్షన్ కంటెంట్ చాలా బాగుంటుంది. ఇప్పటికే ఈ చిత్రం మలయాళంలో బాగా ప్రేక్షకుల మరణ పొందడంతో తెలుగులో కూడా ఈ చిత్రం



అలాగే ఉంటుందని ఎన్నో అంచనాలు ఉన్నాయి. అనుకొని కారణాలవల్ల హీరో టోవినో థామస్, హీరోయిన్ త్రిష ఈ వేడుకకు రాలేకపోయారు. దర్శకులు ఎంతో జాగ్రత్తగా ఈ చిత్రాన్ని రూపొందించినట్లు అర్థమవుతుంది. ఈ చిత్రం కచ్చితంగా మంచి విజయం సాధిస్తుందని కోరుకుంటున్నాను. దర్శకులు ఈ కార్యక్రమానికి రావడం ఎంతో సంతోషకరంగా ఉంది" అన్నారు.

చింతపల్లి రామారావు గారు మాట్లాడుతూ%ొ%
"ఈ కార్యక్రమానికి విచ్చేసిన మీడియా వారికి, స్నేహితులకి, సన్నిహితులకి అందరికీ పేరుపేరునా నా కృతజ్ఞతలు. ఈ నూతన సంవత్సరంలో సంచలన వసూలతో గొప్ప విజయం సాధించింది ఐడెంటిటీ సినిమా. మామిడాల శ్రీనివాసరావు గారితో కలిసి సంయుక్తంగా ఈ చిత్రాన్ని తెలుగులో విడుదల చేస్తున్నాము. ఇది మలయాళ చిత్రం అయినప్పటికీ ఈ చిత్రంలో నటించిన వారు అలాగే ఈ సినిమాకు పనిచేసినవారు తెలుగునాట అందరికీ సుపరిచితులు కావడం విశేషం. ఈ చిత్రం ద్వారా దర్శకులకు తెలుగులో మంచి గుర్తింపు వస్తుందని కోరుకుంటున్నాము. జనవరి 24వ తేదీన ఈ చిత్రం తెలుగు ప్రేక్షకులు ముందుకు రానుంది. యాక్షన్ త్రిలరైనటువంటి ఈ చిత్రం ప్రేక్షకులను కచ్చితంగా వినోదపరుస్తుందని కోరుకుంటున్నాను" అన్నారు.

అఖిల్ పాల్ మాట్లాడుతూ "ముందుగా మీడియా వారందరికీ నా ధన్యవాదాలు. ఈ సినిమా తెలుగు ప్రేక్షకుల ముందుకు రావడానికి సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరికి నా ధన్యవాదాలు. ఈ సినిమా మొదలైనప్పటికి నుండి సుమారు రెండు మూడు సంవత్సరాలుగా నాతో ప్రయాణం చేస్తున్న చిత్ర కథానాయకుడు టోవినో థామస్. చిత్ర నిర్మాతలతో కలిసి ఆయన కూడా ఈ సినిమా కోసం నిలబడ్డారు. మలయాళం సినిమా బడ్జెట్ తో పోలిస్తే ఈ చిత్రం బడ్జెట్ కొంచెం ఎక్కువగానే అయింది. ఈ చిత్రం ఎంతోమంది ప్రముఖ నటీనటులు, సాంకేతిక సిబ్బంది ముందుకు వచ్చి పని చేశారు. ఈ చిత్రం మొదలైన సమయంలోనే ఈ చిత్రాన్ని దేశమంతుడు చూపించాలని మేము అనుకున్నాము. అందుకే ముందు నుండి కూడా ఈ సినిమా కోసం చాలా జాగ్రత్తగా పని చేసాము. స్క్రిప్ట్ నుండి యాక్షన్ సీన్స్ వరకు చాలా జాగ్రత్త పడ్డాము. తెలుగు ప్రేక్షకుల ముందుకు ఈ సినిమాని తీసుకురావడానికి ఎంతో గర్వంగా ఫీల్ అవుతున్నాను. కేరళలో సాధించినట్లు ఎక్కడ కూడా పెద్ద విజయాన్ని సాధిస్తుందని అనుకుంటున్నాను. ట్రైలర్ ఎంత పవర్ఫుల్ గా వచ్చింది. అంతే పవర్ ఫుల్ గా ఈ సినిమా కూడా ఉండబోతుంది" అన్నారు.

నటుడు వినయ్ రాయ్ మాట్లాడుతూ%ొ%
"అందరికి నమస్కారం. ముందుగా ఇక్కడ ట్రైలర్ చూసి నన్ను ఎంత సపోర్ట్ చేసిన మీడియా వారందరికీ నా ధన్యవాదాలు. రామారావు గారికి, శ్రీనివాసరావు గారికి ధన్యవాదాలు. తెలుగులో ప్రశాంత్ వర్మ నన్ను ప్రేక్షకులందరికీ ఎంతగా గుర్తుండిపోయిన చేశారో మలయాళం లో కూడా అఖిల్ ఆ స్థాయిలో నాకు గుర్తింపు వచ్చేలా చేశారు. నా 18 సంవత్సరాల కెరియర్ లో ఇటువంటి కథను నేను ఎప్పుడు వినలేదు. ఈ చిత్రంలో యాక్షన్, సస్పెన్స్, మంచి స్టోరీ లైన్ ఇలా అన్నీ ఉన్నాయి. ఈ చిత్రం తెలుగువారికి ఎంతో నచ్చుతుందని అనుకుంటున్నాను.

తెలుగు నిర్మాతలకు ఈ చిత్రం మంచి బిజినెస్ చేస్తుందని అనుకుంటున్నాను. జనవరి 24వ తేదీన ఈ చట్టం ప్రేక్షకులు ముందుకు రాబోతుంది" అంటూ ముగించారు.

తారాగణం: టోవినో థామస్, త్రిష, వినయ్ రాయ్, మందిరా బేడి తదితరులు.

సాంకేతిక బృందం :
రచన దర్శకత్వం : అఖిల్ పాల్, అనాస్ ఖాన్
నిర్మాతలు : రాజు మల్లియాత్, రాయ్ సిజె
సినిమాటోగ్రఫీ : అఖిల్ జార్జ్
ఎడిటర్ : చామన్ చక్కో
సంగీతం : జేక్స్ బెజోయ్
సమర్పణ : మూవీ మాక్స్ శ్రీనివాస్ మామిడాల
తెలుగు థియేట్రికల్ డిస్ట్రిబ్యూషన్ రైట్స్ : శ్రీ వేదాక్షర మూవీస్ చింతపల్లి రామారావు
పిఆర్ఓ : మధు విఆర్
డిజిటల్ మార్కెటింగ్ : డిజిటల్ దుకాణం

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2019/77985, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan